5. యోర్దాను నది యొద్దను స్నానము పొందె యుక్త వయస్సు – నందున శుద్ధ హృదయుడు పిదప, శోధనలో జయించి ఇద్దరిలో సేవనింపు మీరగజేయ – బుద్ధి గల శిష్యులను నలుగురిన్ – బేతబరలో పిలిచి వారితో – ఒద్దికతో కానాకు వెళ్లెను – ఒనరగ కళ్యాణమునకై శ్రీ యేసు॥

6. ఇరువై యేడవ వర్షమున – పస్కా కొరకై యెరుషలేముకు వెళ్ళెను పరిశ్రమపరచెను – ప్రభువు దేవాలయమున్ – సరిగ నెనిమిది నెలలు– సదయు డక్కడ గడిపి–వెరువకను సమ – రయుల ప్రాంతము – కరిగి సమరయ స్త్రీని కనుగొని – సరగ గలలైయ కేగి ప్రభువు స్వస్థపరిచె ప్రధాని కొమరున్ ॥శ్రీయేసు॥

7. ఇరవై యెనిమిదవ యేటన్ – మార్చి నెలలో – యెరుషలేముకు వెళ్ళెను – మరువక పూర్వము – మంచి పండుగ జరిపి– సర గబేతస్థలో – స్వస్థపరచి రోగిన్ – తిరిగి నజరేతునకు బోయి – గురువుగా గ్రంథమును జదువ – పరిహసించిరి స్వంత వారలు – ప్రభువు ఇతడనిదెలియ నేరక॥శ్రీ యేసు॥ ఆరంభించెను ప్రభువంత – సువార్త సంచారము గలిలయలో నంతకోరిక

8. పెర్నహూం జేరి – తిబెరై సరస్సు తీరమున శిష్యులన్ చేరబిలిచిన పిదప – భూరి దయతో కుష్ఠరోగిని బొలువు మీరగ పక్షాయువు (4) – ఘోరముగ వ్యాధులను మాన్పి – మేర లేని కీర్తి నొందెను ॥శ్రీ యేసు॥

9. రెండవ యాత్రను జేసెను యేసుడు తిరిగి – మండు వేసవి యందున దండి ప్రేమను తన పన్నెండు మంది నొక్క కొండ మీదను గూర్చి – గొప్ప బోధను జేసి నిండు దయతో పిదప నధిపతి దండిదాసుని బాగుజేస్పు వెండియున్ నాయీను విధవకు – దండిమేలు నొసంగి వచ్చెను ॥శ్రీ యేసు॥

10. పిదప సీమోను యింట – యేసు ప్రభువు – ప్రియముగా భుజించెను సదయుడు తిబెరయు – సరస్సు తీరమున కేగి – ముదమొప్పనుపమానముల జెప్పి బోధించి – పిదప సంద్రపు పొంగుననిపి – వదలగొట్టి సేనదయ్యము – తుదకు యాయిర్–కుమారి తెను – ముదముతో బ్రతికించె ప్రభువు ॥యేసు॥

11. మూడవ యాత్రను జేసెను – కపెర్నహోం వ – ముఖ్య స్థానముగా జేసి – వేడుకన్ శిష్యులన్ వివిధ స్థలముల కంపి – గోడు జెందక గొబ్బున నడవికి వెళ్ళి ఆేదు అయిదే –వేల ప్రజలకా – నాడు రొట్టెలు పంచిపెట్టి – చూడవింతగా – సముద్రముపై – గోడు జెందక నడిచి వెళ్ళెను ॥శ్రీ యేసు॥



12. విరోధ మెక్కువయ్యె – యేసు ప్రభువని – వింత బోధలు వినగానే – పరలోకపు రొట్టె ప్రభువు తానే యనగా – తర్కించ మొదలిడిరి తమలో తామే జనులు – మరియు పెద్దలవాడుకలను – వెరువకన్ ఖండించగా నా – యరుల మనస్సున ద్వేషభావము – పెరిగెనుక – పెర్నహోమున ॥శ్రీ యేసు॥

13. ఇరువై తొమ్మిదవ యేటన్ – ఏప్రెల్ నెలలో అరిగె నుత్తర దిక్కువ – ధర తూరు సీదోను – సురోఫినికే స్త్రీతోను – పరముదుమాట్లాడి – కరుణ జూపి వెనుక తిరిగి వచ్చె దెకపోలిలో – జరిపి కొన్ని యద్భుతములను సరస్సు దరిని – నాల్గువేలకు తిరిగి యాహారంబు పెట్టెను ॥శ్రీ యేసు॥

14. కైసరియ ప్రాంతమున – యేసు ప్రభువు – తన శిష్యులతో వెళ్ళిన – ఆ సమయములోను – యేసు మహాత్మ్యమున – భాసురంపు మహిమ – ప్రత్యక్షపరచిన –దోసిలొగ్గి – యేసు శిష్యులు – అసుమాహాత్మ్యంబు కనుచు – ఆ స్థలమున జేరి నిత్యము – వాసమును జేయంగగోరిరి ॥శ్రీ యేసు॥

15. తిరిగి వచ్చువేళను – యేసుడు తన – మరణవార్తను జెప్పెను సరగున తన ముఖ్య – స్థానంబు జేరి – పరమ బోధలెన్నో విరివిగా జేసెను – ధరను గొప్పతనముయేదో – పరులు క్షమించుటననేమో – సరిగ జెప్పి గలలియాను – స్వామి యేసు విడిచి వెళ్ళెను ॥శ్రీయేసు॥

16. యెరుషలేమున కేగెను – అక్టోబరులో పరిశుద్ధ పండుగకై – పరమ బోధలు జేసె – పర్ణశాలలనాడు – ధర జీవజాలమేదో – సరిగా వివరించెను – మరియు లోకపు వెలుగు యేదో – పరమ స్వాతంత్ర్యము యేదో గురుతుఁ జెప్పగ – రాళ్ళనెత్తిరి – కరుకు యూదులు మత్సరముచే ॥శ్రీ యేసు॥

17. కడువరి సారి వెళ్ళెను – గలిలయ్యాకు – గద్దించ ప్రియులిద్దరిన్ తడవు సేయక యేసు – తన శిష్యులతో గూడి – కడు చేరువలో నున్న – ఘన పెరయాలో జేరి పుడమిలో తన శిష్యులందరు – పూర్ణమనస్సుతో జేయు విధులను – కడునెనరున జెప్పి వారల – కభయ హస్తము నిచ్చి పంపెను ॥శ్రీ యేసు॥

18. యెరూషలేమున కేగెను మార్గములోనే మరియమార్తల జూరెను సరగన్ మార్గమునందే – స్వస్థపరచి యందుని – పరిసయ్యులను వింత – పరచి బోధలు జేసి – వరముదు ప్రతిష్ట పండుగ తరుణమునత – న్నెరుక – పరుచగా అరులు తన్ను పట్ట జూడగా నందకుండగ దాటిపోయెను ॥శ్రీ యేసు॥